وَوَجَدَكَ ضَآلًّا فَهَدَىٰ ۞

7. మరియు నీకు మార్గం తోచనప్పుడు, ఆయన నీకు మార్గదర్శకత్వం చేయలేదా?[1]

وَوَجَدَكَ عَآئِلًا فَأَغْنَىٰ ۞

8. మరియు ఆయన, పేదవానిగా చూసి, నిన్ను సంపన్నుడిగా చేయలేదా?

فَأَمَّا ٱلْيَتِيمَ فَلَا تَقْهَرْ ۞

9. కాబట్టి నీవు అనాథుల పట్ల కఠినంగా ప్రవర్తించకు;

وَأَمَّا ٱلسَّآئِلَ فَلَا تَنْهَرْ ۞

10. మరియు యాచకుణ్ణి కసరుకోకు;

وَأَمَّا بِنِعْمَةِ رَبِّكَ فَحَدِّثْ ۞

11. మరియు నీ ప్రభువు అనుగ్రహాలను బహిరంగంగా ప్రకటిస్తూ ఉండు.[2] (3/4)

## 94. సూరహ్ అలమ్ నష్‌'హ్

سُورَةُ الشَّرْح

అష్-షర్'హ్: The Opening Forth, విప్పటం, తెరవటం. సూరహ్ అ'ద్-'దు'హా (93) తరువాతనే ఇది కూడా అవతరింపజేయబడింది. దీని ఇతర పేర్లు సూరహ్ **అల్-ఇన్‌షిరా'హ్** మరియు సూరహ్ **అలమ్ నష్‌'హ్**. మక్కాలో అవతరింపజేయబడిన ఈ సూరహ్‌లో **8 ఆయతులు** ఉన్నాయి.

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

أَلَمْ نَشْرَحْ لَكَ صَدْرَكَ ۞

1. * (ఓ ము'హమ్మద్!) ఏమీ? మేము నీ కొరకు నీ హృదయాన్ని తెరువలేదా?[3]

---

1. ము'హమ్మద్ ('స'అస)ను ప్రవక్తగా ఎన్నుకొని అతనికి ఖుర్ఆన్ ప్రసాదించి, మార్గదర్శకత్వం చేశాడు.

2. అంటే అల్లాహ్ (సు.తా.) చేసిన అనుగ్రహాలను, ఇతరులతో చెప్పుకో - అది అల్లాహ్ (సు.తా.)కు ఇష్టమైనది - గర్వంతో కాక నమ్రతతో!

3. గడచిన సూరహ్‌లో 3 కానుకలు పేర్కొనబడ్డాయి. ఈ సూరహ్‌లో 3 **అనుగ్రహాలు** పేర్కొన బడ్డాయి. ఎదను తెరవటం - అంటే సత్యాన్ని గ్రహించటం, జ్ఞాన జ్యోతి పొందడం. చూడండి, 6:125. అంటే మార్గదర్శకత్వాన్ని అర్థం చేసుకొని గ్రహించటం. రెండు సార్లు దైవప్రవక్త ('స'అస) ఎద చీల్చబడిందని స. హదీసుల ద్వారా తెలుస్తుంది. ఒకసారి బాల్యంలో అప్పుడు అతని వయస్సు 4 సంవత్సరాలుంటుంది. అప్పుడు జిబ్రీల్ ('అ.స.) వచ్చి, అతని ఎదను చీల్చి అతని హృదయంలో నున్న షై'తానుకు చోటిచ్చే భాగాన్ని తీసి వేస్తారు, ('స. ముస్లిం). రెండవసారి మేరాజ్‌కు ముందు జిబ్రీల్ ('అ.స.) అతని ఎదను చీల్చి హృదయాన్ని బయటికి తీసి, 'జమ్'జమ్‌తో దానిని కడిగి పెడ్తారు. దానిని విశ్వాసం (ఈమాన్) మరియు వివేకంతో నింపుతారు. ('స'హీ'హైన్).

| | |
|---|---|
| 2. మరియు మేము నీ భారాన్ని నీ పై నుండి దించివేయలేదా? | وَوَضَعۡنَا عَنكَ وِزۡرَكَ ۝٢ |
| 3. ఏదైతే నీ వెన్నును విరుస్తూ ఉండిందో? | ٱلَّذِيٓ أَنقَضَ ظَهۡرَكَ ۝٣ |
| 4. మరియు నీ పేరు ప్రతిష్ఠలను పైకెత్తలేదా?[1] | وَرَفَعۡنَا لَكَ ذِكۡرَكَ ۝٤ |
| 5. నిశ్చయంగా, ఎల్లప్పుడు కష్టంతో పాటు సుఖం కూడా ఉంటుంది; | فَإِنَّ مَعَ ٱلۡعُسۡرِ يُسۡرًا ۝٥ |
| 6. నిశ్చయంగా కష్టంతో పాటు సుఖం కూడా ఉంటుంది.[2] | إِنَّ مَعَ ٱلۡعُسۡرِ يُسۡرًا ۝٦ |
| 7. కావున నీకు తీరిక లభించినప్పుడు ఆరాధనలో నిమగ్నుడవైపో! | فَإِذَا فَرَغۡتَ فَٱنصَبۡ ۝٧ |
| 8. మరియు నీ ప్రభువునందే ధ్యానం నిలుపు. | وَإِلَىٰ رَبِّكَ فَٱرۡغَب ۝٨ |

## 95. సూరహ్ అత్-తీన్

سُورَةُ التِّين

అత్-తీన్: The Fig, అత్తి, **అంజూరం**, ఇది సూరహ్ అల్-బురూజ్ (85) తరువాత అవతరింపజేయబడింది. మొదటి ఆయత్ నుండి దీనిపేరు తీసుకోబడింది. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్, ఇది సూరహ్ అల్-'అ'స్ర్(103)ను పోలిఉంది. అత్తి మరియు 'జైతూన్ చెట్లు ఫలస్తీన్ మరియు సీరియాలలో చాలా ఉన్నాయి. ఇందులో **8 ఆయతులు** ఉన్నాయి.

| | |
|---|---|
| **అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో** | بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ ۝ |
| 1. **అంజూరం (అత్తి)** మరియు జైతూన్ సాక్షిగా! | وَٱلتِّينِ وَٱلزَّيۡتُونِ ۝١ |
| 2. సీనాయ్ (తూర్) కొండ సాక్షిగా![3] | وَطُورِ سِينِينَ ۝٢ |

1. అంటే అల్లాహ్ (సు.తా.) పేరు వచ్చినప్పుడల్లా దైవప్రవక్త ('స'అస) పేరు వస్తుంది. ఉదా: అజా'న్‌లో, నమా'జ్‌లో వగైరా.
2. కష్టాల తరువాత దైవప్రవక్త ('స'అస) మరియు 'స'హాబీలు (ర'ది.'అన్హుమ్)లకు సుఖసంతోషాలు ప్రాప్తమయ్యాయి.
3. ఈ 'తూర్ పర్వతం మీదనే అల్లాహ్ (సు.తా.) మూసా ('అ.స.)తో సంభాషించాడు.